# రామాయణంలోని కుమారసంభవపు లోతులు, అందాలు

ప్రాచీన భారతీయమహర్షుల సాటిగా విశ్వతత్త్వాన్ని శోధించి ఆవిష్కరించిన ఆధునికయుగపు మహానుభావులలో Einstein ఒకరు. మహర్షులు ఆవిష్కరించిన ఒకానొక సత్యాన్నే, ఇంకో రకంగా మళ్లీ అందరి మనసులకు హత్తుకునే విధంగా ఆయన చెప్పారు, Imagination is more important than knowledge అని.

ఇచ్ఛాశక్తి, జ్ఞానశక్తి, క్రియాశక్తుల మూడింటిలో, ఇచ్ఛాశక్తిలోని భాగమే imagination. లేనిది ఊహించడం, దానిని సంకల్పించడమే, ఇచ్ఛాశక్తి. అదే సృష్టికి, సృష్టి బాహుళ్యానికి మూలం. ఈ సృష్టి పరిణామంలోని అనేకానేక వింతలు, విడ్డూరాలే రసమయుడైన పరమాత్మ అనుభవాలు. అందులో ఒకభాగమే కుమారసంభవం లేదా కార్తికేయజననం అనబడే వృత్తాంతం.

పురుటినొప్పులు లోకంలో సాధారణమే అయినా, ప్రతితల్లికి అదిఒక అసాధారణ అనుభూతి. ప్రతిజననం ఈ ప్రపంచపు పరివర్తనానికి కారణం. తల్లి సాక్షాత్తు పార్వతిఅయి, తండ్రి, శుభంకరుడైన ఆదిదేవుడే అయితే, ఇకచెప్పనేల! ఆ వివరం వాల్మీకి కలంనుండి జాలువారితే, దానిని ఆనందించని జీవితమేల?

రామాయణం బాలకాండలో 36, 37 సర్గలలో మహర్షి వాల్మీకి, కార్తికేయ జననం గురించి క్లుప్తంగా వివరించాడు. పార్వతీ



ధూళిపాళ కృష్ణశర్మ

కల్యాణం జరిగిన కొంతకాలానికి, ఆదిదంపతులు మైథున కార్యక్రమం ప్రారంభిస్తారు. ఇది అందరి వైవాహిక జీవితంలో జరిగే విషయమే. ప్రత్యేకించి విశేషమేమీలేదు.

అయితే అలా ఒకనూరు దివ్య సంవత్సరాలు గడుస్తాయి, ఇంతలో దేవతలందరికీ ఒకభయం పట్టుకుంటుంది. వారి దాంపత్య ఫలితంగా జనించే భూతాన్ని (వాల్మీకి భూతం అనేపదం వాడటంలో చాలా కీలకం ఉంది. దానిలోతుల్లోకి, అంతకాక పోయినా కొంతవెళ్దాం ఇక్కడ) ఈ ప్రపంచంలో అడ్డుకొన గలిగిన వారు ఎవరన్నా ఉంటారాఅని.

వాళ్లిద్దరూ దాంపత్య ధర్మంగా సంతాన ప్రయత్నం చేస్తుంటే మధ్య వీళ్లబాధ ఏమిటి? ఏమిటీఅంటే, వారిద్దరూ సాధారణ వ్యక్తులుకారు. అంతా శివమయమైన ఈ ప్రపంచంలో, రూపుదిద్దుకున్న ప్రకృతే పార్వతి (Hardware). రూపంలేని విశ్వప్రవృత్తే, ఆ ఆదిదేవుడు (Software).

ఆకాశం నేలను కొంచెం వంగి చూస్తేనేచాలు, వస్తాయి ఉరుములు, మెరుపులు. భరించలేని ఆనందాన్ని, దానితోపాటు భరింపరాని దుఃఖాన్ని కలిగిస్తూ. మరి ఆకాశమే నేలను ముద్దాడితే? రూపమే, అరూపంతో సంగమిస్తే? మనుషులకేకాదు, దేవతలకు కూడా పులకరింతలతోబాటు భీతి కలుగుతుంది.

ఆ సంగమంవల్ల ఉత్పత్తి అయ్యేది ఏమిఅవుతుంది. రూపుదిద్దుకున్న విశ్వప్రవృత్తికాక. అదే ఆ భూతం. ఆ భూతానికి స్తన్యం ఇచ్చేదెవరు? ఆ భూతం ఎవరితో ఆడుకోవాలి? ఆ భూతం దేని అదుపులో ఉంటుంది? ఆ భూతం విశ్వాన్ని ఏతీరుగా రూపాంతరం చెందిస్తుంది? దేని అదుపులోనూ లేకపోతే ఆ భూతం, దేవతలను వారివారి విధులను వారిని నిర్వర్తింపనీయచేస్తుందా?

ఒకానొక కంపెనీ ఉందనుకోండి. కంపెనీ యజమాని ఆధ్వర్యంలో చాలామంది పనిచేస్తున్నారనుకోండి. ఉన్నట్లుండి ఒక రోజున ఆ యజమాని, నేను యజమాన్యంనుండి తప్పుకుంటున్నాను. నా కుమారుడు చూసుకుంటాడు. వ్యవహారాలన్నీ ఇక నుంచి అని అన్నాడనుకోండి. ఆ కుమారుడి గురించి వీళ్ళకేమీ తెలియదనుకోండి. వెంటనే మొదలవుతుంది కలవరం వాళ్లందరిలో. అధికారం అనంతం, అనుభవశూన్యంకదా మరి, ఆ కుర్రవాడికి.

అదేసమస్య ఇక్కడ దేవతలకుకూడా. వారికి తెలిసిన విశ్వంలో, వారుపాలించే విశ్వంలో, ఈ పుట్టబోయే కుమారుడు ఇముడుతాడా? ఉప్పువేసిన పాలు లాగా, ఈ విశ్వంఅంతా విరిగిపోతుందా, నామరూపాల ఆచూకీ లేకుండా? అదీ దేవతలకు పట్టుకున్న సమస్య.

పిడుగులో ఉన్నదీ విద్యుత్తే. విద్యుత్‌కర్మాగారంలో ఉన్నదీ విద్యుత్తే. కానీ పిడుగుపడితే, అదేవిద్యుత్ కర్మాగారం తగలబడిపోతుంది. ఇంట్లో current తీగలో ఉన్నదీ విద్యుత్తే. Cell phone లో ఉన్నదీ విద్యుత్తే. కాని transformer మధ్యలో లేకపోతే cell phone పేలిపోతుంది. అలాగే ఒక energy level లో పనిచేసే విశ్వంలోకి highly energy గల భూతం ప్రవేశిస్తే, ఇలానే ఏదో జరిగిపోవచ్చు. అదీ దేవతలకు పట్టుకున్న సమస్య.

మంచీ, చెడుల పోరాటం గురించిన కథలు ప్రపంచంలో ప్రతిప్రాంతంలో ఉన్నాయి. కానీ మనఋషులు, వాటితోపాటు, ఇంకా లోతుగాఉండే సమస్యల గురించికూడా కథలు వ్రాసారు. అలాంటిదే ఈ కథ. ఒక విశ్వాతీతమైన శక్తి విశ్వంలోకి చొరబడితే, విశ్వం నిలుస్తుందా? నిలిచినా అందులోని సమతుల్యత (equilibrium) దెబ్బతినకుండా ఉంటుందా! ఇది మంచి చెడులకంటే లోతైన సమస్య. ఇటువంటి సమస్యలుకూడా వారిదృష్టిని దాటిపోలేదంటే అర్థం అవుతుంది. భారతీయ ఋషులదృష్టి ఎంత సునిశితమైనది, అన్నవిషయం.

అయితే ఈ కథలో ఈ ముంచుకువస్తున్న ప్రమాదాన్ని పసికట్టి, దేవతలు ఆ పరమశివునితో మొఱపెట్టుకునేసరికి, కొంతనష్టం జరగనే జరుగుతుంది. ఆయనలోంచి ఆయన తేజస్సు దాని మూలస్థానంలోనుండి భ్రంశం చెందుతుంది. స్థానభ్రంశం చెందిన ఆ తేజస్సుని పార్వతి ధరించకపోతే, ధరించగలవారెవరు? విశ్వంలో దానికి చోటెక్కడ? మీరేచెప్పండి, అంటాడు జగత్పిత. భూదేవి మోయగలదు అంటారు, దేవతలు.

ఆ శక్తితో, భూమికి పొక్కులు పొక్కుతాయి. అవే పర్వతాలు. ఆ శక్తితో అనేక వృక్ష, జంతుజాలాలు

మంచీ, చెడుల పోరాటం గురించిన కథలు ప్రపంచంలో ప్రతి ప్రాంతంలో ఉన్నాయి. కానీ మనఋషులు, వాటితోపాటు, ఇంకా లోతుగాఉండే సమస్యల గురించి కూడా కథలు వ్రాసారు. అలాంటిదే ఈ కథ. ఒక విశ్వాతీతమైన శక్తి విశ్వంలోకి చొరబడితే, విశ్వం నిలుస్తుందా? నిలిచినా అందులోని సమతుల్యత (equilibrium) దెబ్బతినకుండా ఉంటుందా! ఇది మంచి చెడులకంటే లోతైన సమస్య. ఇటువంటి సమస్యలుకూడా వారిదృష్టిని దాటి పోలేదంటే అర్థం అవుతుంది. భారతీయ ఋషులదృష్టి ఎంత సునిశితమైనది, అన్నవిషయం.

ఆవిర్భవిస్తాయి. అవే అడవులు. అయితే ఆ అపరిమితమైన తేజస్సు ఇంకా పొంగిపొరలుతూనే ఉంటుంది. అగ్నిని వేడుకుంటారు దేవతలు. దానిని భస్మీపటలం చేయగలడేమోనని అగ్నిని ప్రజ్వ లింపచేస్తూ సహాయపడమని వాయువును తోడురమ్మంటారు. భస్మం అయిందోలేదో కాని, ఆశక్తి ఒకతెల్లని పర్వతంలాగా తయారవుతుంది. సూర్యకాంతిలాగా అది వెలిగిపోతూంటుంది.

ఆ శక్తిలోనుండి పుడతాడు కార్తికేయుడు.

ఆ విషయానికి తరువాత వద్దాం. ఇంతలో పార్వతికి, దేవతలు చేసినపని తెలిసిపోతుంది. మహాదేవుడి తేజస్సుయొక్క తిరోగమ నానికి దేవతలు కారణంఅని తెలుసుకుంటుంది. భూమి, ఆ శక్తిని ధరించిన విషయమూ ఆమెకు అవగతమవుతుంది. అప్పుడామె, దేవతలకు శాపం ఇస్తుంది. నాకు సంతానం లేకుండా అడ్డుపడ్డారు కనుక, మీకు మీ భార్యలవల్ల కూడా సంతానం సున్నా! అని. ఉన్నవాళ్లందరూ గొడ్రాళ్ళు అవుతారని కూడా అంటుంది. దీని అర్థం ఏమిటంటే ఇంక కొత్తదేవతలు రారుఅని. ఉన్నవాళ్లుచాలు అని. అవునుకదా! ఆదిదంపతులు కలవకపోతే, విశ్వక్రమాన్నే మార్చే కొత్తశక్తి రూపుదిద్దుకొంటుంది? అలాలేనప్పుడు, ఆ శక్తులను పాలించేందుకు కొత్తదేవతలు ఎందుకు? సమీకరణం కుదిరిపోయింది, అంతవరకూ.

పెట్టమనండి, తద్వారా ఆమె గర్భం ధరిస్తుంది అని.

ఇది ఆలోచిస్తే ఒకఅద్భుతమైన ఒళ్లు జలదరింపజేసే సన్నివేశం. అసలే పరమశివుని తేజస్సు. నిక్షిప్తమై ఉన్నది అగ్నిలో. అది విడిచేది నీళ్లలో. పంచమహాభూతాలలో తరంగరూపమైన ఆకాశం (ఓంకారాత్మకుడైన శివుని) లోనుండి బయలుదేరిన తేజస్సు, ఇంకో మహాభూతమైన వాయు సహాయంతో మరో మహాభూతం అయిన అగ్ని సంగ్రహించడమూ, దానిని మళ్లీ జలమహాభూతానికి ఇవ్వ డమా! సాధు, సాధు!

వాల్మీకి అంటాడు, అప్పుడు అగ్ని గంగమీద అంతటా వ్యాపిం చాడని గంగ ఉపరితలంఅంతా మంటలు వ్యాపిస్తే ఎలా ఉంటుం దో ఊహించుకోండి. అప్పుడు, ఆ స్పర్శతో ప్రతి అవయం పులకించిందట గంగకు, నిలవలేకపోయే అనుభవం. అలా వదల బడిన ఆ తేజస్సును గంగ భరించలేక పోతున్నానంటుంది, అగ్నితో.

అలా అయితే ఆ మిగిలిన తేజస్సుని పర్వతసానువుల మొదళ్లలో వదలివేయమంటాడు. అలా వదలివేయబడిన తేజస్సే మేలిమి బంగారంగాను, వెండిగాను మారాయని కథ.

మరి, ఆ మేలిమి లోహాల తేజస్సు, పరమేశ్వరుని తేజస్సులో నుండికాక, ఎక్కడనుండి రావాలి? అలానే వచ్చాయిట, రాగి,

**తమకు సేనా నాయకుడు కావాలని పరమేశ్వరుడినే ప్రార్థిస్తారు. అప్పుడు పరమేశ్వరుడు వారికి మార్గం చెబుతాడు.**

తరువాత పార్వతీదేవి, పనిలోపనిగా, తను ధరించవలసిన తేజస్సును, తగుదునమ్మాఅంటూ వచ్చి ధరించినందుకు ధరిత్రి మీద కూడా కోపం తెచ్చుకొని, ఇకనుండీ నీకు ఒకనాథుడుకాక, అనేక నాథులు ఉంటారనీ, నీ పిల్లలవల్లనీకు సుఖం ఉండదనీ శాపం ఇస్తుంది. ఏదో నీళ్లకోసం బావులు తవ్వడం ఫరవాలేదుకాని, ఇప్పుడు తవ్వుతున్న గనులు, నూనెబావులుకాని చూస్తుంటే, చెత్తను పాతిపెట్టడానికితవ్వే గుంటల్ని చూస్తుంటేనూ, పార్వతీదేవి శాపం నిజం అవుతుందనే అనుకోవాల్సి వస్తుంది. కాకపోతే, ఈవిషయం అన్నివేల ఏళ్లక్రితమే ఋషులకు ఎలాఅవగతం అయ్యిందని ఆలోచించినప్పుడు అబ్బురపడక తప్పదు. సరే!, తరువాత, కొంత కాలానికి దేవతలకు ఒక సేనానాయకుడు ఉంటే బాగుంటుంది అనిపించింది. మరి పార్వతీదేవి శాపంవల్ల, వాళ్లు ఇంకో కొత్త దేవుడికి జన్మనిచ్చేశక్తి పోగొట్టుకున్నారు కనుక, తమకు సేనా నాయకుడు కావాలని, మళ్లీ ఆ పరమేశ్వరుడినే ప్రార్థిస్తారు. అప్పుడు పరమేశ్వరుడు వారికి మార్గం చెబుతాడు.

అగ్నిలో నిక్షిప్తమైఉన్న, నా తేజస్సును గంగలో విడిచి

ఇనుముకూడా. చాలా symbolism. తట్టుకోలేనంత.

ఇలా వదిలివేయబడిన తేజస్సుకాక, గంగ తానుధరించిన తేజస్సుతోనే కంటుంది, ఒక బాలుడ్ని. కృత్తికలు స్తన్యాన్నివ్వడం వల్ల ఆరుగురు కృత్తికలిచ్చిన స్తన్యాన్ని ఆరుముఖాలతో గ్రోలడం ద్వారా, ఆ బాలుడే కార్తికేయుడు, షణ్ముఖుడు అవుతాడు.

అరూపమైన తేజస్సు సరూపమైన ప్రకృతికి కొత్తరూపాల నివ్వడమే, ఈ జగన్నాటకం.

ఈ నాటకంలో పాత్రలే పంచమహాభూతాలు, దేవతలు, ప్రకృతి, అందరూను.

Everything happens when energy is deposited in matter, whether it is you, or your cell phone or the computer or your car.

ఇంత అందమైన, అద్భుతమైనకథ ప్రపంచ వాఙ్మయంలో ఇంకెక్కడా లేదేమో.

ఏది ఏమైనా ఇటువంటి సాహిత్యానికి వారసులమైన మన మందరమూ ధన్యులం.

# రామాయణంలోని

# కుమారసంభవపు

# లోతులు, అందాలు

*రామాయణంలో బాలకాండలో 36, 37సర్గలలో ఉన్న కుమారసంభవ కథ ను ఆయన ఆస్వాదించిన విధానాన్ని మనతో పంచుకుంటున్నారు, ReadRamayana.org వ్యవస్థాపకులు శ్రీ ధూళిపాళ కృష్ణశర్మ గారు.*

ప్రాచీన భారతీయ మహర్షుల సాటిగా విశ్వతత్వాన్ని శోధించి ఆవిష్కరించిన ఆధునిక యుగపు మహానుభావులలో Einstein ఒకరు. మహర్షులు ఆవిష్కరించిన ఒకానొక సత్యాన్నే, ఇంకో రకంగా మళ్లీ అందరి మనసులకు హత్తుకునే విధంగా ఆయన చెప్పారు, Imagination is more important than knowledge అని.

ఇచ్ఛాశక్తి, జ్ఞాన శక్తి, క్రియా శక్తుల మూడింటిలో, ఇచ్ఛాశక్తిలోని భాగమే imagination. లేనిది ఊహించడం, దానిని సంకల్పించడమే, ఇచ్ఛా శక్తి. అదే సృష్టికి, సృష్టి బాహుళ్యానికి మూలం. ఈ సృష్టి పరిణామంలోని అనేకానేక వింతలు విడ్డూరాలే రసమయుడైన పరమాత్మ అనుభవాలు. అందులో ఒక భాగమే కుమార సంభవం లేదా కార్తికేయ జననం అనబడే వృత్తాంతం.

పురిటి నొప్పులు లోకంలో సాధారణమే అయినా, ప్రతి తల్లికి అది ఒక అసాధారణ అనుభూతి. ప్రతి జననం ఈ ప్రపంచపు పరివర్తనానికి కారణం. తల్లి సాక్షాత్తు పార్వతి అయి, తండ్రి శుభంకరుడైన ఆదిదేవుడే అయితే, ఇక చెప్పనేల! ఆ వివరం వాల్మీకి కలం నుండి జాలువారితే, దానిని ఆనందించని జీవితమేల!

రామాయణం బాలకాండలో 36, 37 సర్గలలో క్లుప్తంగా వివరిస్తాడు మహర్షి వాల్మీకి, కార్తికేయ జననం గురించి. పార్వతీ కళ్యాణం జరిగిన తరువాత కొంత కాలానికి, ఆది దంపతులు మైథున కార్యక్రమం ప్రారంభిస్తారు. ఇది అందరి వైవాహిక జీవితంలో జరిగే విషయమే. ప్రత్యేకించి విశేషమేమీలేదు.

అయితే అలా ఒక నూరు దివ్య సంవత్సరాలు గడుస్తాయి, ఇంతలో దేవతలందరకీ ఒక భయం పట్టుకుంటుంది, వారి దాంపత్య ఫలితంగా జనించే భూతాన్ని (వాల్మీకి భూతం అనే పదం  వాడటం లో  చాలా కీలకం ఉంది. దాని లోతుల్లోకి, అంతాకాక పోయినా కొంత వెళ్తాం ఇక్కడ) ఈ ప్రపంచంలో అడ్డుకొన గలిగిన వారు ఎవరన్నా ఉంటారా అని.

వాళ్లిద్దరూ దాంపత్య ధర్మంగా సంతాన ప్రయత్నం చేస్తుంటే మధ్య వీళ్ల బాధ ఏమిటి? ఏమిటీ అంటే, వారిద్దరూ సాధారణ వ్యక్తులుకారు. అంతా శివమయమైన ఈ ప్రపంచంలో, రూపు దిద్దుకున్న ప్రకృతే పార్వతి. (Hardware) రూపం లేని విశ్వప్రవృత్తే, ఆ  ఆదిదేవుడు (software).

ఆకాశం నేలను కొంచెం వంగి చూస్తేనే చాలు, వస్తాయి ఉరుములు, మెరుపులు, భరించలేని అనందాన్ని, దానితో పాటు, భరింపరాని దుఃఖాన్ని కలిగిస్తూ. మరి ఆకాశమే నేలను ముద్దాడితే? అరూపమే, రూపంతో సంగమిస్తే? మనుషులకే కాదు, దేవతలకు కూడా పులకరింతలతో బాటు కలుగుతుంది, భీతి.

ఆ సంగమం వల్ల ఉత్పత్తి అయ్యేది ఏమి అవుతుంది, రూపుదిద్దుకున్న, విశ్వ ప్రవృత్తి కాక. అదే ఆ భూతం. ఆ భూతానికి స్తన్యం ఇచ్చేదెవరు? ఆ భూతం ఎవరితో ఆడుకోవాలి? ఆ భూతం దేని అదుపులో ఉంటుంది? ఆ భూతం,  విశ్వాన్ని ఏ తీరుగా రూపాంతరం చెందిస్తుంది? దేని అదుపులోనూ లేకపోతే ఆ భూతం, దేవతలను వారి వారి విధులను వారిని నిర్వర్తింపనీయచేస్తుందా?

ఒకానొక కంపెనీ ఉందనుకోండి. కంపెనీ యజమాని ఆధ్వర్యంలో చాలా మంది పని చేస్తున్నారనుకోండి. ఉన్నట్లుండి ఒక రోజున ఆ యజమాని, నేను యాజమాన్యం నుండి తప్పుకుంటున్నాను, నా కుమారుడు చూసుకుంటాడు వ్యవహారాలన్నీ ఇకనుంచి, అని అన్నాడనుకోండి. ఆ కుమారుడి గురించి వీళ్లకేమీ తెలియదనుకోండి.  వెంటనే మొదలవుతుంది కలవరం, వాళ్ల అందరిలో. అధికారం అనంతం, అనుభవం శూన్యం కదా మరి, ఆ కుర్ర వాడికి.

అదే సమస్య ఇక్కడ దేవతలకు కూడా. వారికి తెలిసిన విశ్వంలో, వారు పాలించే విశ్వంలో, ఈ పుట్టబోయే కుమారుడు ఇముడుతాడా? ఉప్పు వేసిన పాలు లాగా, ఈ విశ్వం అంతా విరిగి పోతుందా, నామ రూపాల ఆచూకీ లేకుండా? అదీ దేవతలకు పట్టుకున్న సమస్య.

పిడుగులో ఉన్నదీ విద్యుత్తే. విద్యుత్ కర్మాగారం లో ఉన్నదీ విద్యుత్తే. కాని పిడుగు పడితే, అదే విద్యుత్ కర్మాగారం తగులబడి పోతుంది. ఇంట్లో current తీగలో ఉన్నదీ విద్యుత్తే. Cell phone లోఉన్నదీ విద్యుత్తే. కాని, transformer మధ్యలో లేక పోతే cell phone పేలి పోతుంది. అలాగే ఒక energy level లో పని చేసే

విశ్వంలోకి highly energy గల భూతం ప్రవేశిస్తే, ఇలానే ఏదో జరిగి పోవచ్చు. అదీ దేవతలకు పట్టుకున్న సమస్య.

మంచీ చెడుల పోరాటం గురించిన కథలు ప్రపంచంలో ప్రతి ప్రాంతంలో ఉన్నాయి. కానీ మన ఋషులు, వాటితో పాటు, ఇంకా లోతుగా ఉండే సమస్యల గురించి కూడా కథలు వ్రాసారు. అలాంటిదే ఈ కథ. ఒక విశ్వాతీతమైన శక్తి విశ్వంలోకి చొరబడితే, విశ్వం నిలుస్తుందా? నిలిచినా అందులోని సమతుల్యత (equilibrium) దెబ్బతినకుండా ఉంటుందా! ఇది మంచి చెడుల కంటే లోతైన సమస్య. ఇటువంటి సమస్యలు కూడా వారి దృష్టిని దాటిపోలేదంటే అర్థం అవుతుంది, భారతీయ ఋషుల దృష్టి ఎంత సునిశితమైనది, అన్న విషయం.

అయితే, ఈ కథలో, ఈ ముంచుకు వస్తున్న ప్రమాదాన్ని పసికట్టి, దేవతలు ఆ పరమశివునితో మొఱ పెట్టుకునేసరికి, కొంత నష్టం జరగనే జరుగుతుంది. ఆయన లోంచి ఆయన తేజస్సు దాని మూల స్థానం లోనుండి భ్రంశం చెందుతుంది. స్థానభ్రంశం చెందిన ఆ తేజస్సుని పార్వతి ధరించకపోతే, ధరించగలవారెవరు? విశ్వంలో దానికి చోటెక్కడ? మీరే చెప్పండి, అంటాడు, జగత్పిత. భూదేవి మోయగలదు అంటారు, దేవతలు, అమాయకులు.

ఆ శక్తితో, భూమికి బొక్కులు బొక్కుతాయి. అవే పర్వతాలు. ఆశక్తితో అనేక వృక్ష, జంతు జాలాలతో ఆవిర్భవిస్తాయి. అవే అడవులు. అయితే ఆ అపరిమితమైన తేజస్సు ఇంకా పొంగి పొరలుతూనే ఉంటుంది. అగ్నిని వేడుకుంటారు దేవతలు, దానిని భస్మీపటలం చేయగలడేమోని. వాయువును తోడు రమ్మంటారు, అగ్నిని ప్రజ్వలింప చేస్తూ సహాయపడమని. భస్మం అయిందో లేదో కాని, ఆశక్తి ఒక తెల్లని పర్వతంలాగా తయారవుతుంది. సూర్యకాంతి లాగా అది వెలిగి పోతూంటుంది.

ఆ శక్తి లోనుండే పుడతాడు కార్తికేయుడు. ఆ విషయానికి తరువాత వద్దాం. ఇంతలో పార్వతికి, దేవతలు చేసిన పని తెలిసిపోతుంది. మహాదేవుడి తేజస్సు యొక్క తిరోగమనానికి దేవతలు కారణం అని తెలుసుకుంటుంది. భూమి, అ శక్తిని ధరించిన విషయమూ ఆమెకు అవగతమవుతుంది. అప్పుడామె, దేవతలకు శాపం ఇస్తుంది. నాకు సంతానం లేకుండా అడ్డు పడ్డారు కనుక,  మీకు మీ భార్యల వల్ల కూడా సంతానం సున్నా! అని. వాళ్లందరూ గొడ్రాళ్లు అవుతారని కూడా అంటుంది. దీని అర్థం ఏమిటంటే ఇంక కొత్త దేవతలు రారు అని. ఉన్నవాళ్లు చాలు అని. అవును కదా! ఆది దంపతులు కలవక పోతే, విశ్వక్రమాన్నే మార్చే కొత్త శక్తి ఎలా రూపుదిద్దుకొంటుంది? అలా లేనప్పుడు, ఆ శక్తులను పాలించేందుకు కొత్త దేవతలు ఎందుకు? సమీకరణం కుదిరి పోయింది, అంతవరకూ.

తరువాత పార్వతీదేవి, పనిలో పనిగా, తను ధరించవలసిన తేజస్సును, తగుదునమ్మా అంటూ వచ్చిధరించినందుకు ధరిత్రి మీద కూడా కోపం తెచ్చుకొని, ఇక నుండీ నీకు ఒక నాధుడు కాక, అనేక నాధులు ఉంటారనీ, నీ పిల్లల వల్ల నీకు సుఖం ఉండదనీ శాపం ఇస్తుంది. ఏదో నీళ్లకోసం బావులు తవ్వడం పరవాలేదు కాని, ఇప్పుడు తవ్వుతున్న గనులు కాని, నూనె బావులు కాని చూస్తుంటేనూ, చెత్తను పాతిపెట్టడానికి తవ్వే గుంటల్ని చూస్తుంటేనూ, పార్వతీ దేవి శాపం నిజం అవుతుందనే అనుకోవాల్సి వస్తుంది. కాక పోతే, ఈ విషయం అన్ని వేల ఏళ్లక్రితమే ఋషులకు ఎలా అవగతం అయ్యిందని ఆలోచించినప్పుడు అబ్బురపడక తప్పదు.

సరే, తరువాత, కొంతకాలానికి దేవతలకు ఒక సేనానాయకుడు ఉంటే బాగుంటుంది అనిపించింది. మరి పార్వతీ దేవి శాపం వల్ల, వాళ్లు ఇంకో కొత్త దేవుడికి జన్మనిచ్చే శక్తి పోగొట్టుకున్నారు కనుక, తమకు సేనానాయకుడు కావాలని, మళ్లీ ఆపరమేశ్వరుడినే ప్రార్థిస్తారు. అప్పుడు పరమేశ్వరుడు వారికి మార్గం చెబుతాడు. అగ్నిలో నిక్షిప్తమై ఉన్న, నా తేజస్సును గంగలో విడిచి పెట్టమనండి, తద్వారా ఆమె గర్భం ధరిస్తుంది, అని.

ఇది ఆలోచిస్తే ఒక అద్భుతమైన ఒళ్లు జలదరింపజేసే సన్నివేశం. అసలే పరమశివుని తేజస్సు. నిక్షప్తమై ఉన్నది అగ్నిలో. అది విడిచేది నీళ్లలో. పంచమహాభూతాలలో తరంగరూపమైన ఆకాశం (ఓంకారాత్మకుడైన శివుని) లోనుండి బయలుదేరిన తేజస్సు, ఇంకో మహాభూతమైన వాయు సహాయంతో మరో మహాభూతం అయిన అగ్ని సంగ్రహించడమూ, దానిని మళ్లీ జల మహా భూతానికి ఇవ్వడమూ! సాధు, సాధు!

వాల్మీకి అంటాడు, అప్పుడు అగ్ని గంగ మీద అంతటా వ్యాపించాడని. గంగ ఉపరితలం అంతా మంటలు వ్యాపిస్తే ఎలా ఉంటుందో ఊహించుకోండి. అప్పుడు, ఆ స్పర్శతో ప్రతి అవయం పులకించిందట గంగకు. నిలవలేకపోయే అనుభవం. అలా వదలబడిన ఆ తేజస్సును గంగ భరించలేక పోతున్నానంటుంది, అగ్నితో. అలా అయితే ఆ మిగిలిన తేజస్సుని పర్వత సానువుల మొదళ్లలో వదిలి వేయమంటాడు. అలా వదలివేయబడిన తేజస్సే మేలిమి బంగారం గాను, వెండిగాను మారాయని కథ. మరి, ఆ మేలిమి లోహాల తేజస్సు, పరమేశ్వరుని తేజస్సు లోనుండి కాక, ఎక్కడనుండి రావాలి? అలానే వచ్చాయిట, రాగి, ఇనుము కూడా. చాలా symbolism. తట్టుకోలేనంత.

ఇలా వదిలి వేయబడిన తేజస్సుకాక, గంగ తాను ధరించిన తేజస్సుతోనే కంటుంది, ఒక బాలుడ్ని. కృత్తికలు స్తన్యాన్నివ్వడం వల్ల, ఆరుగు కృత్తికలిచ్చిన స్తన్యాన్ని ఆరు ముఖాలతో గ్రోలడం ద్వారా, ఆ బాలుడే, కార్తికేయుడు, షణ్ముఖుడు అవుతాడు.

అరూపమైన తేజస్సు సరూపమైన ప్రకృతికి కొత్త రూపాలనివ్వడమే, ఈ జగన్నాటకం. ఈ నాటకంలో పాత్రలే, పంచ మహాభూతాలు, దేవతలు, ప్రకృతి, అందరూను.   Everything happens when energy is deposited in matter, whether it is you, or your cell phone or the computer or your car.

ఇంత  అందమైన, అద్భుతమైన కథ ప్రపంచ వాఙ్మయంలో ఇంకెక్కడా లేదేమో. ఉన్నా, లేకున్నా, అది వేరే విషయం. ఏది ఏమైనా ఈ కథను తనివి తీరా మళ్లీ ఒక సారి, మీరందరితో పాటు స్మరించుకునే భాగ్యం కలగడం నా అదృష్టం. ఇటువంటి సాహిత్యానికి వారసులమైన మనమందరమూ ధన్యులం.